కరకట్టకు మరమ్మతులు ఎప్పుడో?

- నాలుగు నెలలుగా ఎదురు చూస్తున్న రైతులు
- చెరువులో నీరులేక అడుగంటిన భూగర్భ జలాలు
- కరకట్ట తెగి కోతకు గురైన పొలాలు


వీరారం తెగిపోయిన కలిమకుంట చెరువు కరకట్ట

మరిపెడ రూరల్: ప్రకృతి వైపరీత్యాలతో అన్నదాతలు ఎప్పుడు కష్టాలను ఎదుర్కొవాల్సి వస్తూనే ఉంది. ఈక్రమంలోనే ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెల ల్లో కురిసిన అతి భారీ వర్షాలకు మండలంలోని వీరారం గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలోని కలిమకుంట చెరువు కరకట్ట మధ్యలో తెగిపోయింది. దీంతో చెరువులో చుక్క నీరు లేకుండా లోతట్టుకు వరద వెళ్లిపోయింది. చెరువు కింద సాగు చేసుకున్న రైతుల పొలాలు వరదకు కొట్టుకుపోయి వారికి కన్నీటిని మిగిల్చింది. కరకట్ట తెగిపోయి నాలుగు నెలలు దాటినప్పటికీ మరమ్మతులకు నోచుకోవడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. దీంతో భూ గర్భ జలాలు అడుగంటుకొని పోయి యాసింగ్ సాగు నీరందే పరిస్థితి లేదని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

100ఎకరాల ఆయకట్టు

గ్రామ శివారులో ఉన్న కలిమకుంట చెరువు 40 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది. ఈ చెరువు కింద 100 ఎకరాల ఆయకట్టు కలిగి సుమారు 30 మంది రైతులు చెరువుపై ఆధారపడి వానాకాలం, యాసంగి సాగు చేసుకుంటున్నారు. అకాల వర్షాలకు చెరువు కరకట్ట తెగిపోవడంతో చెరువు నీరంతా పొలాల మీదుగా ఆకేరు వాగులో కలిసిపోయాయి. చెరువులో చుక్క నీరు నిలువలేదు. వానాకాలం సాగు చేస్తే చెరువు కరకట్ట తెగిపోయి పొలాలు కోతకు గురయ్యాయి.

కరకట్ట మరమ్మతులు చేపట్టాలి



చెరువు కట్టకట్ట తెగిపోయి కింద నాలుగు నెలలు కావొస్తుందన్నారు. చెరువులో జలం లేక పోవడంతో వ్యవసాయ బావిలో నీరు దగ్గింది. యాసంగి సాగు చేస్తే చివరిలో సాగుకు నీరు అందని దుస్థితి నెలకొంది.

– గోగుల యాకన్న, రైతు, వీరారం

అడుగంటిన భూగర్భ జలాలు

ఇప్పుడు యాసంగి సాగు చేద్దామంటే చెరువు వట్టి పోయి వ్యవసాయ బావుల్లో భూ గర్భజలాలు అడుగంటి పోయాయి. యాసంగి పంట కూడా పండే పరిస్థితి లేదు. ఒక వేళ వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి సాగు చేసిన పంట చేతికి అందోచ్చే సమయానికి ఎండి పోయే దుస్థితి ఉంది. ఈ ఏడాది కురిసిన అతి భారీ వర్షాల కారణంగా వానాకాలం, యాసింగి రెండు పంటలు నష్ట పోవాల్సి వచ్చిందని పలువురు రైతులు చెబుతున్నారు.

కక్ష పూరితంగానే కేసు నమోదు

- మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌పై ఫార్ములా ఈకార్ రేసు వ్యవహారంలో అక్రమ కేసు బనాయించిందని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడారు.. బీఆర్ఎస్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. ఫార్ములా ఈకార్ రేసు వ్యవహారంలో అవినీతి జరగలేదని దానిపై చర్చకు సిద్ధమేనని కేటీఆర్ చెప్పినా వినకుండా కేసు నమోదు చేసిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, నాయిని రంజిత్, యాళ్ల మురళీధర్‌రెడ్డి, ముత్యం వెంకన్న, అశోక్, ఆవుల వెంకన్న, మార్నెని రఘు, గోపి, శంకర్ పాల్గొన్నారు.

బ్రాహ్మణులు ఐక్యంగా ముందుకు సాగాలి

- టీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్ శర్మ


మాట్లాడుతున్న జగన్మోహన్ శర్మ

మహబూబాబాద్ రూరల్: బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు సాగాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ కోశాధికారి కొండపల్లి కేశవరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని పాత శివాలయంలో టీబీఎస్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు రంగావఝల సుధాకరశాస్త్రి అధ్యక్షతన జరిగిన జిల్లాస్థాయి సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్ ద్వారా బ్రాహ్మణులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఉందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెంచుకుని త్వరలో జరిగే రాష్ట్ర మహాసభకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీబీ ఎస్ఎస్ఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోతుకూరి రాము, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నెమిలికొండ కిరణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దిట్టకవి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కల్లూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతాంగ ఉద్యమాలు చేపట్టాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్


మాట్లాడుతున్న శ్రీనివాస్

గార్ల: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా, రైతుల జీవన స్థితులు రోజురోజుకి దీనస్థితిలోకి వెళ్తున్నాయని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గార్లలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం పేరుతో అప్రజాస్వామిక పరిపాలన కొనసాగుతుందన్నారు. ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతుల వ్యతిరేక చట్టాల రద్దు కోసం, రైతాంగ ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, మురళీకృష్ణ, దేవేందర్, గట్టి కృష్ణ పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే విజయం

మహబూబాబాద్ అర్బన్: పది పరీక్షల్లో విద్యార్థులు ప్రణాళికతో చదివితే విజయం తథ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలపై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్, ఎలియా, హెచ్ఎం, హెచ్‌డబ్ల్యూ జయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జ్యోతి, వనతి, టీఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట 48గంటల నిరసన దీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు పద్మ, పార్వతి, సమ్మక్క, సునీత, సరిత, విజయ, శోభా, తదితరులు పాల్గొన్నారు.

అమిత్ షా దిష్టిబొమ్మ దహనం


కేసముద్రం: నిరసన తెలుపుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు


గూడూరు: పొనుగోడులో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

కేంద్రమంత్రి అమిత్‌షా పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించారని, దీనిపై ఆయన వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీల నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్

ఎంపీలపై దాడులు చేయడం దుర్మార్గం


మాట్లాడుతున్న దశమంత్‌రెడ్డి


తొర్రూరు రూరల్: పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ ఎంపీలపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి డిమాండ్ చేశాడు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ బలోపేతం కోసం బూత్ కమిటీల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దశమంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్ చేస్తున్న నీచ రాజకీయాలకు నిరసనగా బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఆందోళన చేస్తుంటే ఓర్వలేక, కక్షపూరితంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ఎంపీలు బీజేపీ ఎంపీలపై దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రాజశేఖర్, రంగు రాములు, దొంగరి మహేందర్, రచ్చ కుమార్ పాల్గొన్నారు.

కార్మిక శాఖ మంత్రిని నియమించాలి


సమస్యలు తెలుసుకుంటున్న ఉప్పలయ్య

మరిపెడ రూరల్: రాష్ట్ర మంత్రి వర్గంలో తక్షణమే కార్మిక శాఖ మంత్రిని నియమించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అదర్స్ యూనియన్ (బీసీడబ్ల్యూఎఫ్- సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య డిమాండ్ చేశాడు. శుక్రవారం మండలంలోని గిరిపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 25లక్షల కార్మికులు ఉన్నారని వారు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చొరవ చూపి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో కార్మికులు పెద్ద బోయిన జనార్దన్, పటాన్ యాకూబ్, సైదులు, ఎస్‌కె పాషా పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్ల ఎంపిక


ఎంపికైన విద్యార్థులు

డోర్నకల్: సీఎం కప్ రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక శుక్రవారం డోర్నకల్‌లో జరిగింది. స్థానిక బ్రిలియంట్ పాఠశాలలో జిల్లా జట్ల ఎంపిక కోసం జరిగిన పోటీల్లో ఎల్.వీరేష్, కె.సాయికుమార్, ఎం.గౌతమ్, ఎస్‌కె అలీం, కె.సాయికార్తీక్ ఎంపిక కాగా బాలికల విభాగంలో ఏ.శిరీష, ఎం.సంజన, ఎల్.నిఖిత, బి.మమత, బి.సౌజన్య, బి.అఖిల, జి.ప్రవళిక, వి.భావన ఎంపికయ్యారు. విజేతలకు మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి పతకాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మండలోజు సుధాకర్, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సరాబేగం పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి


పెద్దవంగర: స్టడీ మెటీరియల్ అందజేస్తున్న డీఈఓ

పెద్దవంగర: విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను విజయం సాధిస్తారని డీఈఓ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. దాత సంకరి శ్రీను-చైతన్య దంపతుల సొంత ఖర్చులతో కుమార్తె ఖుషి మొదటి జన్మదినంను పుస్కరించుకొని రూ.60వేల విలువచేసే స్టడీ మెటీరియల్, ఎగ్జామినేషన్ స్టేషనరీతోపాటు అల్పాహారంను శుక్రవారం అందజేశారు. అలాగే చిన్నవంగర కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. హెచ్ఎం, ఎంఈఓ బుధారపు శ్రీనివాస్, ఎంపీడీఓ వేణుమాధవ్, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, ముద్దసాని సురేష్, రిటైర్డ్ హెచ్ఎంలు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈఓ రవీందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని అరిపిరాల, కంఠాయపాలెం హైస్కూళ్లలో దాతల సహకారంతో అందిస్తున్న పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, హెచ్ఎంలు వెంకటేశ్వర్‌రావు, తండా ప్రభాకర్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

మహబూబాబాద్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లాలో ఈనెల 14,15, 16 తేదీల్లో చెక్ ముకి రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా జిల్లా నుంచి పాల్గొన్న పెద్దవంగర మండలం చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్.లోకేష్, రవి కీర్తన్, వర్షిత్, టీం ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమం విభాగంలో మొదటిస్థానంలో నిలిచినట్లు జేవీవీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సాహితి శ్రీనివాస్, మంగపతి రావు తెలిపారు. వీరిని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జేవీవీ బాధ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రూ.3,57,200 ఆర్థికసాయం



నర్సింహులపేట: కారు ప్రమాదంలో ఇటీవల నర్సంపేట శివారు మాదన్నపేట చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందిన నర్సింహులపేటకు చెందిన ఏఈఓ మిర్యాల విష్ణు కుటుంబానికి శుక్రవారం రూ.3,57,200 చెక్కును ఆర్థికసాయంగా అందించారు. వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఏఈఓలు, ఏఓలు, ఏడీఏలు, డీఏఓలు కలిపి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఏడీఏ విజయ్ చందర్, ఏఓలు వినయ్‌కుమార్, వీరసింగ్, మురళి, ఏఈఓలు బాబు, శరత్, రామకృష్ణ, రాజు పాల్గొన్నారు.

తైక్వాండోలో పతకాలు

మరిపెడ రూరల్: మండలంలోని ఎల్లంపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు గుడిసె శ్రీనిత, పున్నెపర్తి సింధు అత్యంత ప్రతిభ కనబర్చి తైక్వాండోలో బంగారు పతకాలు సాధించినట్లు హెచ్ఎం భాస్కర్‌రావు తెలిపారు.

సాధనతో ఉన్నత స్థాయికి

మహబూబాబాద్ రూరల్: శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ముందుస్తుగా గణిత దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమమలో హెచ్ఎం రమేశ్ బాబు, ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి, కాసం శ్రీనివాసరావు, అల్లి సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ తనిఖీ

తొర్రూరు రూరల్: మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌ను డీఈఓ రవీందర్‌రెడ్డి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం, పరిసరాలను పరిశీలించి, విద్యార్థినుల హాజరుశాతంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. విద్యార్థినులపై హాస్టల్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, హాస్టల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

మహబూబాబాద్ రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని టీఎస్ సీపీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగముని కోరారు. కాకతీ కథనభేరి వాల్‌పోస్టర్లను జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి రవి, ఉపాధ్యక్షుడు ఎండి.రఫిక్, శ్రీనివాస్, అహ్మద్, వీరన్న పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి



డోర్నకల్: విద్యా ప్రమాణాలు పెంపొందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించే ప్రతీ పాఠశాలకు ఆదరణ లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. శుక్రవారం స్థానిక రాజుతండాలోని సెయింట్ పాల్స్ పాఠశాల 22వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై గడ్డం ఉమ, కరస్పాండెంట్ ఏపీ సాగర్‌సింగ్ భూక్యా, మేనేజర్ సాల్మన్ భూక్యా, హెచ్ఎం సరిత పాల్గొన్నారు.

పదోన్నతితో బాధ్యత పెంపు

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. కానిస్టేబుల్ నుంచి హెడ్‌కానిస్టేబుల్ పదోన్నతి పొందిన పోలోజు సోమేశ్వర్ శుక్రవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు.

పనులకు సహకరించాలి

మహబూబాబాద్: అభివృద్ధి పనులకు ప్రజలు అన్నివిధాలా సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులోని లెనిన్‌నగర్‌లో మున్సిపల్ నిధులతో నిర్మాణ చేయనున్న సీసీ డ్రెయినేజీ పనులకు శుక్రవారం చైర్మన్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నెని వెంకన్న, నాయకులు కిరణ్, గోపాల్, నాగయ్య, సత్యనారాయణ, కిశోర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

దంతాలపల్లి: మండలంలోని పేరుకుపోయిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం నాయకులు అన్నారు. సమస్యలపై శుక్రవారం ఎంపీడీఓ వివేక్‌రామ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య, కార్యవర్గ సభ్యుడు గునిగంటి మోహన్, కార్యదర్శి బండి శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జయప్రదం చేయాలి

బయ్యారం: ఈనెల 22, 23 తేదీల్లో ములుగు జిల్లా ఏటూరునాగారంలో నిర్వహించనున్న తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి ఏంపల్లి సతీష్ పిలుపునిచ్చారు. శుక్రవారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

హెల్పర్లకు అండగా ఉంటాం

మరిపెడ: పదవీ విరమణ పొందిన హెల్పర్లకు అండగా ఉంటామని సీడీపీఓ మారిపెల్లి ఎల్లమ్మ అన్నారు. మరిపెడ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 24మంది హెల్పర్లు పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆమె వారిని శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ రాజ్యలక్ష్మీ, సూపర్‌వైజర్లు సుధా, రాజ్యలక్ష్మి, పద్మ, ఉషారాణి, సాకేర, రాణి, శ్రీలత, శ్రీదేవి, కవిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు ఇన్‌చార్జ్ సంపంగి రామచంద్రు అన్నారు. పట్టణంలోని 15వ వార్డు పరిధిలో శుక్రవారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో గుగులోత్ వెంకట్ నాయక్, చెన్నూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

30, 31 తేదీల్లో క్రీడా పోటీలు

గార్ల: పీవైఎల్ ఆధ్వర్యంలో మండలంలోని అంజనాపురం గ్రామంలో ఈనెల 30, 31 తేదీల్లో 5మండలాల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించనున్నట్లు పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ గణేష్ శుక్రవారం తెలిపారు. ఈపోటీల్లో గార్ల, బయ్యారం, డోర్నకల్, గూడూరు, ఇల్లెందు మండలాల క్రీడాకారులు పాల్గొనాలని, ఆసక్తి గల క్రీడాకారులు తమ టీం ఎంట్రీల నమోదుకు ఈ సెల్ 96762 60114 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

అంగన్‌వాడీ పిల్లలకు కుర్చీల వితరణ

కురవి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నపిల్లలు కూర్చోడానికి శుక్రవారం ఇద్దరు వ్యక్తులు 30కుర్చీలను యూ ట్యూబర్ గంగరబోయిన రఘు ద్వారా అందజేశారు. రఘు తన ఫాలోవర్ ఇరాక్ ఆర్మీ బేస్‌లో ఉద్యోగం చేస్తున్న మను 20కుర్చీలు, అలాగే సమీరా అనే వ్యక్తి 10కుర్చీలు అందించారు. కార్యక్రమంలో దుద్దెల వినోద్, బండారి కార్తీక్, ప్రశాంత్, వెంకన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమణ పాల్గొన్నారు.

బూత్ కమిటీల నియామకం

పెద్దవంగర: బూత్ కమిటీలే పార్టీకి బలమని పార్టీ రిటర్నింగ్ అధికారి సుంకరనేని కోటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్యాల, కొరిపల్లి గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు సుధాకర్, మాజీ ఎంపీటీసీ రహీం ఆధ్వర్యంలో బూత్ కమిటీల ఎన్నిక ప్రక్రియ చేపట్టారు.

కురవి: మండలంలోని బీజేపీ పోలింగ్ బూత్ అధ్యక్షుల నియామకాలను మండల సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జ్ చీకటి మహేష్ గౌడ్ శుక్రవారం అందజేశారు. మాలోత్ వెంకన్న, లునావత్ శ్రీను, శేషగాని సరిత, తేజావత్ వెంకన్న, ఇస్లావతు వీరన్నలను ఏకగ్రీవంగా ఇన్నుకున్నట్లు తెలిపారు.

ఆర్థికసాయం

దంతాలపల్లి: డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుడిగా ఎంపికై ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపేందర్ కుటుంబ సభ్యులకు పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరవెల్లి మహేందర్ రెడ్డి, సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

నెల్లికుదురు: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 28నుంచి 30వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ కోరారు

ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

డోర్నకల్: విద్యార్థులు ఆంగ్లభాషపై పట్టు సాధిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని డోర్నకల్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బండి నర్సింహరావు తెలిపారు. ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇంగ్లిష్ ఒలంపియాడ్ పాఠశాల స్థాయి పరీక్షలను హెచ్ఎం ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఎల్‌టీఏ మండల కన్వీనర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శేషకుమారి, దమయంతి, అప్పిరెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం ఇంటింటి సర్వే

గార్ల: మండలంలో కొనసాగుతున్న సీపీఎం ఇంటింటి సర్వేను సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని గుంపెళ్లగూడెంలో ఇంటింటి సర్వేలో బుడిగ జంగాల కులస్తుల సమస్యలను ఆయనకు విన్నవించారు.తమ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఈ సర్వేలో నాయకులు కందునూరి శ్రీనివాసరావు, సత్యవతి పాల్గొన్నారు.

మూఢనమ్మకాలను వీడాలి

బయ్యారం: మూఢనమ్మకాలను నమ్మి ఎవరూ మోసపోవద్దని గార్ల-బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. మూఢనమ్మకాలపై శుక్రవారం రాత్రి మండలంలోని బాలాజీపేటలో పోలీస్ కళాజాతా నిర్వహించారు.

విద్యార్థుల క్షేత్రపర్యటన

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నర్సింహులపేట: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడల్లో వాలీబాల్ పోటీల్లో మండలంలోని జయపురం గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు రాచమల్ల శృతి, గుగులోతు ఐశ్వర్య, బానోతు అనిత, బానోతు సుజాత, మందుల పల్లవి ప్రతిభ కనబర్చారు.

ఎంపీడీఓకు వినతి

దంతాలపల్లి: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సీపీఎల్ మంజూరు చేయాలని టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ వివేక్‌రామ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో చింతల సురేష్, పావని, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

కొత్తగూడ: రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని గాదె వాగు సమీపంలో శుక్రవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన మద్దెల నాగమణి-కనకరాజు దంపతులు ద్విచక్రవాహనంపై వరంగల్‌కు వెళ్లి, తిరిగి ఇంటికి వెళ్తుండగా గాదె వాగు సమీపంలోని మూలమలుపు వద్ద కోతులు వాహనానికి ఎదురుగా వచ్చాయి. వాటిని తప్పించే క్రమంలో సడన్ బ్రేక్ పడి వెనక కూర్చున్న నాగమణి కింద పడిపోయింది. ఈఘటనలో ఆమె తలకు తీవ్ర గాయం అయింది. 108 ద్వారా నర్సంపేట ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

తొర్రూరు/మహబూబాబాద్ అర్బన్: తొర్రూరు విజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ముందస్తుగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి మురళీధర్ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని హోలివర్స్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను శుక్రవారం ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన

నెహ్రూసెంటర్: గత బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను సీపీఎం బృందం శుక్రవారం పరిశీలించి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీపీఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సమ్మెట రాజమౌళి, రావుల రాజు, మకరంజాన్, మేకల వీరేష్, ఉపేందర్, బాబు పాల్గొన్నారు.